ప్రకాశం జిల్లా. తేది:05.10.2022

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని రక్షించిన ప్రకాశం జిల్లా పోలీసులు

ఈరోజు సాయంత్రం సుమారు 3:50 నిమిషాలకు డయల్ 100 ద్వారా రాబడిన సమాచారం మేరకు వంకాయలపాటి ఇశ్రాయేలు s/o ఎలీషా 42 సంవత్సరాలు చిలకపాడు గ్రామం, సంతనూతలపాడు మండలం అనే వ్యక్తి మద్యానికి బానిసై, అది సేవించని రోజు నరాల బలహీనతతో ఇబ్బంది పడే పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు తనని మద్యం సేవించవద్దని వారించడంతో అతను మనస్థాపం చెంది చనిపోవాలనే ఉద్దేశంతో వారి ఊరి నుండి మోటార్ సైకిల్ పై ఒంగోలు నుంచి దసరాజపల్లి వైపు వెళ్లే రైల్వే ఫ్లైఓవర్ కింద రైల్వే ట్రాక్ పై నుండి తన కుటుంబ సభ్యులకు చనిపోతున్నట్లు వీడియో కాల్ ద్వారా తెలియపరచడంతో వారు కంగారుపడి డయల్ 100 కు సమాచారం తెలియజేశారు. పోలీస్ కంట్రోల్ రూమ్ అధికారులు వెంటనే స్పందించి ఆయా పరిధిలోని అధికారులకు తెలియపరిచినారు.

డయల్ 100 కాల్ పై వెంటనే స్పందించిన ఒంగోలు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దాసరి రాజారావు గారు ఒంగోలు డిఎస్పీ నాగరాజు గారి సూచనల ప్రకారం ఎస్సై గారు మరియు సిబ్బంది కలసి ఐటీ కోర్ టీమ్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యక్తి యొక్క లొకేషన్ తెలుసుకొని అక్కడికి వెళ్లి సదరు వ్యక్తి యొక్క ప్రాణాలను కాపాడడం జరిగింది. అనంతరం ఆ వ్యక్తికి ఆత్మహత్యలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించి అతని యొక్క కుటుంబ సభ్యులకు ఆ వ్యక్తిని అప్పగించడం జరిగింది.

వెంటనే స్పందించి సదరు వ్యక్తి యొక్క ప్రాణాలను చాకచక్యంతో కాపాడిన ప్రకాశం జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీసు అధికారులకు వారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. విధులలో మంచి పనితీరు కనబర్చిన ఒంగోలు టూ టౌన్ ఎస్సై రాజారావు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు అభినందించారు.



